జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

శుక్రవారం 10 మే 2024 పేజీలు 8



(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి – ప్రజాజ్యోతి-ఎడ్ల సంజీవ్) నిజామాబాద్ పార్లమెంట్ స్థానం ముమ్మాటికి కాంగ్రెస్‌దే. పూర్వవైభవం తప్పకుండా వస్తుంది. ఏందుకంటే జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీని, రేవంత్‌రెడ్డిని నమ్ముతున్నారు. దీనిని తప్పుదారి పట్టించేందుకు బిజెపి మతరాజకీయాలు, బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తుంది. మాజీ ఎంపి కవిత అవినీతి అక్రమాలకు పాల్పడి జైలు పాలయ్యారు. ఇక ప్రస్తు ఎంపి అరవింద్ ఏం పని చేయ్యాలేక అవినీతి ఆరోపణలు లేవు. ఏద్కెనా పని చేస్తే కదా ఏదోకటి ఉండేది. అందుకే ఇప్పుడు బిజెపి మూడో స్థానానికి పరిమితం అవుతుంది. ఇదే నా చాలేంజ్. బిజెపి, బిఆర్ఎస్‌లు ప్రజలకు ఏం చేయకపోవడం వల్లే ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి పార్లమెంట్ ఎన్నికల్లో పట్టం కడతారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గురువారం "ప్రజాజ్యోతి" ఉమ్మడి జిల్లా ప్రతినిధితో ముచ్చటించారు.

మిగతా 2లో...

# కాంగ్రెస్‌దే గెలుపు ఖాయం



## లక్షకు పైగా జీవన్‌రెడ్డికి మెజారిటీ

- అ మాజీ ఎమ్మెల్యేపై కేసులు తప్పవు
- ముమ్మాటికి అరవింద్‌ది మూడో స్థానం
- మాజీ ఎంపి కవితపై అవినీతి ఆరోపణలు
- ప్రస్తుత ఎంపి ఏ ఒక్క పని చేయ్యలే
- సమన్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- ప్రజలే కాంగ్రెస్‌కు అండదండ
- "ప్రజాజ్యోతి" తో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

## పోలింగ్‌కు 48 గంటల ముందు బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 09:** ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి అమలులో ఉంటుందని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 11-05-2024 సాయంత్రం 6.00 గంటల నుండి 13-05-2024 సాయంత్రం 6.00 గంటల వరకు ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ లపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్ఎంఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్ లను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైనా అభ్యంతరమైన ఎస్ఎంఎస్ లు, రాజకీయపరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్ లు పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎస్ఎంఎస్ లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు

# కాంగ్రెస్‌దే గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

**ప్రజాజ్యోతి ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హవా ఉంది. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానం ఏమిటీ.?**

**మానాల మోహన్‌రెడ్డి (ఎంఎంఆర్) :** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హవా ఉందనేది ముమ్మటికి తప్పుడు ప్రచారం. నేను చాలేంజ్ చేస్తున్న బిజెపి నిజామాబాద్‌లో మూడో స్థానానికి పరిమితం అవుతుంది. ఏందుకంటే అయిదేళ్లలో అరవింద్ జిల్లాకు చేసింది ఏమి లేదు. మాటలు తప్ప చేతలు లేవు. అందుకే అ పార్టీ నేతలే అరవింద్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ఇక కార్యకర్తలకే అందుబాటులో ఉండే పరిస్థితి లేదు. మోడీ చర్మీసపై ఆధారపడి ఉన్నారు. ఇక బిఅర్ఎస్ అంటే మాకు ఏ మాత్రం పోటీ కాదు. గత ఎన్నికల్లోనే మూడోసారి ప్రభుత్వం తీసుకువస్తామని చెప్పిన కేసీఅర్‌ను తెలంగాణ ప్రజలు ఇంటికి పంపించారు. అది మీరే చూసారు. కాంగ్రెస్‌దే విజయం.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలతో నాయకులకు, కార్యకర్తలకు మద్య విభేదాలు ఉన్నాయనేది వాస్తవమే కదా.?**

**ఎం.ఎం.ఆర్. :** కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు లేవు. ఒకవేళ ఉన్న వాటిని పరిష్కారించడంలో నాయకత్వం ముందుంది. ఇకపోతే కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ, దానికి తోడు భావస్వేచ్ఛ కూడా మాకు ఎక్కువే. మిగతా పార్టీల్లా కాదు. విభేదాలు ఎక్కడ్కెనా ఏ పార్టీలోన్కెనా ఉంటాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి విభేదాలు లేకుండా పని చేయడం వల్లే ఈరోజు మేం అధికారంలోకి వచ్చాం. కాబట్టి విభేదాలు అనేది తప్పుడు ప్రచారం మాత్రమే.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్‌లో విభేదాల వల్ల ఒటమి, బోధన్‌లో అతితక్కువ మెజారిటీతో బయట పడ్డారు కదా.**

**ఎం.ఎం.ఆర్. :** ఇది మూమ్మటికి అబద్దం. ఏలాంటి విభేదాలు లేకుండా పని చేయడం వల్లే గెలిచాం. నిజామాబాద్ అర్బన్‌లో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నా మాట వాస్తవమే. ఏందుకంటే షబ్బీర్అలీ కొత్తగా అర్బన్‌లో పోటీ చేయడం వల్ల కొంత ఇబ్బంది జరిగింది అంతే. అందరం ఏకతాటిపై నిలబడి పని చేస్తేనే రెండో స్థానంలో ఉన్నాం. బోధన్‌లో సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధి తప్పా ఇంతవరకు ఈ పదేళ్లలో ఏం జరగలేదు.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాకు కాకుండా జగిత్యాల జిల్లాకు చెందిన జీవన్‌రెడ్డికి ఇవ్వడం వెనుక ఉద్దేశ్యం.? అంటే జిల్లాలో అభ్యర్థి లేరనినా.?**

**ఎం.ఎం.ఆర్. :** మీ ఆలోచననా లేక ఇతర పార్టీల తప్పుడు ప్రచారమా తెలియదు. జిల్లా ప్రాధాన్యత కాదు. పార్లమెంట్ నియోజవర్గం ముఖ్యం. పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి. అంతే స్థానికుడు అని తెలిపోయింది కదా. ఇక్కడ జిల్లా ప్రాధాన్యత ముఖ్యమనేది సరైంది కాదు. అయిన ఎంపిగా ఎవరైనా ఎక్కడి నుంచ్కెనా పోటీ చేయవచ్చు కదా. అలాగే జీవన్‌రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యే, ప్రస్తుతం నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంతకంటే అర్హత ఏం కావాలి. ప్రజలతో ఉండి ప్రజల కోసం పని చేసే వ్యక్తి జీవన్‌రెడ్డి అందుకే అయనకు పార్టీ టికెట్ కేటాయించింది. మచ్చలేని నాయకుడికి టికెట్ ఇచ్చాం కాబట్టి అయన గెలుస్తునడని, ఇతర పార్టీలు స్థానికత పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అంతే తప్పా అందులో ఏలాంటి నిజం లేదు.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : ఏ ఏ పార్టీల మద్య నిజామాబాద్ పార్లమెంట్‌లో పోటీ ఉంటుంది. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే మెజారిటీ ఏంత వస్తుంది.?**

**ఎం.ఎం.ఆర్. :** కాంగ్రెస్‌కు బిఅర్ఎస్‌కు మాత్రమే పోటీ ఉంటుందని అనుకుంటున్నాం. బిజెపిది



నిజామాబాద్ పార్లమెంట్‌లో మూడో స్థానం. ఏందుకంటే బిజెపిపై మక్కువ ఉన్నప్పటికి ఎంపిగా అరవింద్ జిల్లాకు చేసింది ఏమి లేదు. దానికి తోడు బాండ్ పేపర్ పేరుతో పసుపుబోర్డు పేరుతో రైతులను నమ్మించి మోసం చేసారు. ఎంపి అయ్యాక కూడా జిల్లాకు ఏం చేయలేకపోయారు. మతకలహాలు సృష్టించేలా మాట్లడటం, నిత్యం మోడీ జపం తప్పా అభివృద్ధి చేయడంలో శూన్యం. అందుకే బిజెపిదే మూడో స్థానం మాత్రమే. ఇక కాంగ్రెస్‌కు 1.80 లక్షల నుంచి 2.40 లక్షల మెజారీటీ వస్తుంది.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్ ఇంచార్జి ఏవరు.? కొందరు మీ పార్టీ నాయకులు షబ్బీర్ అలీ మరి కొందరు మహేష్‌కుమార్ గౌడ్ అంటున్నారు. ఏది నిజం.?**

**ఎం.ఎం.ఆర్. :** మీకు ఏవరు చెప్పారో కానీ ఇది తప్పుడు ప్రచారం మాత్రమే. నిజామాబాద్ అర్బన్ కో ఆర్డినేటర్‌గా షబ్బీర్అలీ కొనసాగుతున్నారు. కో ఆర్డినేటర్ల ను అధిష్టానం నియమిస్తుంది. మహేష్‌కుమార్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో పాటు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే కదా.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : బిఅర్ఎస్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని, భూకబ్జాలు చేసిన వారికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు. దీనిపై పార్టీలోనే విమర్శలు వస్తున్నాయి. దీనికి మీ సమాధానం.?**

**ఎం.ఎం.ఆర్. :** నిజంగా అవినీతి అక్రమాలకు పాల్పడిరది బిఅర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలుగా పని చేసిన వారే. అది జీవన్‌రెడ్డి కావచు&,, గణేష్ గుప్తా కావచ్చు, బాజిరెడ్డి గోవర్ధన్ కావచ్చు, షకీల్ కావచ్చు, ప్రశాంత్‌రెడ్డి కావచ్చు, కవిత కావచ్చు. కానీ కిందిస్థాయి నేతలు కాదు కదా. వారిని తప్పా మిగిలిన వారిని పార్టీలోకి తీసుకుంటాం. మీకు తెలుసో లేదో నిజామాబాద్ నగర మేయర్ భర్తపై కూడా మేం ఫిర్యాదు చేసాం. ఖచ్చితంగా ఎన్నికల అనంతరం విచారణ చేయిస్తాం. కబ్జాలు, అక్రమాలకు పాల్పడిన ఓ మాజీ ఎమ్మెల్యేపై కేసులు నమోదు చేయిస్తాం. బలవంతంగా భూములను కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తాం. ఖచ్చితంగా అక్రమార్కుల అంతు చూస్తాం.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : జిల్లాలో కొత్తగా పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం, పదేళ్ల పాటు పార్టీ కోసం పని చేసిన వారిని నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.?**

**ఎం.ఎం.ఆర్. :** ఇది కొంత వరకు మాత్రమే వాస్తవం. పాత వారి నాయకత్వంలోనే కొత్తవారితో పని చేయించుకుంటున్నాం. ఇద్దరి మధ్య సయోద్య కుదిర్చి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కొత్తగా వచ్చిన వారిపై ఆరోపణలు ఉన్నాయి. కానీ చెప్పకోదగినంతవి కావు. అన్ని విధాలుగా సమాలోచనలు చేసి మాత్రమే పార్టీలోకి తీసుకుంటున్నాం. ఇందులో పార్టీ పెద్దలదే కీలక నిర్ణయం.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : డిసిసిబి పీఠం కైవసం చేసున్నప్పటికి బిఅర్ఎస్‌లో పలు పనులు చేసి ఆరోపణలు ఎదుర్కోంటున్న వ్యక్తిని ఛ్కెర్మన్‌ను చేసారు. బాల్కోండలో పలు పనులలో అవినీతి ఆరోపణలు చేసారని సదరు వ్యక్తిపై ఎంపి అరవింద్ నీతి అయోగ్‌లో ఫిర్యాదు చేసారు. కదా.? అలాంటి వాళ్లకు అవకాశం ఇవ్వడం వెనక ఉన్నది ఏవరు.?**

**ఎం.ఎం.ఆర్. :** ముందు మీరోక విషయం గమనించాలి. డిసిసిబి ఛ్కెర్మన్ గా చేసిన పోచారం భాస్కర్‌రెడ్డి అక్రమాలకు పాల్పడ్డడని తోలగించి వైస్ ఛ్కెర్మన్‌గా ఉన్న రమేష్‌రెడ్డిని ఛ్కెర్మన్ చేసాం. రమేష్‌రెడ్డి కాంట్రాక్టర్ మాత్రమే. అయన నాసిరకం పనులు చేసి, అక్రమాలకు పాల్పడిన అధికారికంగా చర్యలు ఉంటాయి. కాబట్టి కాంట్రాక్టర్ తప్పుడు పనులు చేయ్యరు. అక్కడ వాటిని అసలు కారణం స్థానిక ఎమ్మెల్యే మాత్రమే. దీనిపై మేం కూడా విచారణ చేయిస్తాం.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : కోనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లులలో అవినీతి అక్రమాలు జరిగాయని , వాటిపై న్యాయ విచారణ చేయాలని ఆందోళన చేసిన డీసీసీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఏందుకంటే ఇటీవల డీఎల్ఈసీలో సీఈవోలకు హెఆర్ పాలసీ అమలు చేయడంలో సీఈవోలకు పోస్టింగ్ ఇవ్వడంలో అంతర్యమేమిటీ.?**

**ఎం.ఎం.ఆర్. :** అవును మేం ప్రతిపక్ష హెూదాలో ఉండి రైతుల పక్షాన ఆందోళన చేసాం. ఫలితంగా షకీల్, అయన అనుచరుల రైస్‌మిల్లులలో వంద కోట్లకు పైగా అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఇక సోసైటీలలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకునేలా ఆందోళన చేస్తాం. ఇక డీఎల్ఈసీలో జరిగిన వ్యవహారాలు నాకు తెలియవు. ఎన్నికల తర్వాత మా దృష్టికి తెస్తే తప్పకుండా వాటిపై కూడా జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తాం. సోసైటీలలో జరిగిన పోస్టింగ్‌లకు ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకపోవచ్చు.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : ఎన్నికల తర్వాత నిజామాబాద్ జిల్లాలో మంత్రి పదవి ఏవరికి వస్తుంది చెప్పగలరా.?**

**ఎం.ఎం.ఆర్. :** అది నేను చెప్పలేను. అదంతా అధిష్టానం చేతిలో ఉంది. కానీ జిల్లాలో సీనియర్ నాయకులు పెద్దలు సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి వచ్చే అవకాశం ఉంది.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : బాల్కోండ ఒక్క నియోజక వర్గం నుంచి అయిదుగురికి నామినేటేడ్ పోస్టులు రావడంపై మీ అభిప్రాయం.?**

**ఎం.ఎం.ఆర్. :** పని చేసిన ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుంది. జిల్లాలో మరో ముగ్గరికి నామినేటేడ్ పోస్టులు వచ్చే అవకాశం ఉంది. ఇక బాల్కోండలో వచ్చిన పోస్టులు ఒక నియోజక వర్గం అని కాదు, వారిలో నేను ఉన్నాను. ఒకోకరు ఒకోక స్థాయిలో పని చేయడం వల్లే పదవులు వస్తాయి.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : మీకు నామినేటేడ్ పోస్టు వచ్చింది కదా. నిజామాబాద్ డీసీసీ పీఠం ఎవరికి ఇస్తారో చేప్పగలరా.?**

**ఎం.ఎం.ఆర్. :** అది నేను చెప్పలేను. వాస్తవానికి నాకే మరో రెండున్నరేళ్ల పాటు ఉండే అవకాశం ఉంది. కానీ పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటే అ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. కానీ త్వరలో కొత్త డీసీసీలను ఎంపిక చేసే అవకాశం ఉంది. దాని కోసం జిల్లాలో ఓ ముగ్గరు బరిలో ఉన్నారు. పార్టీ నిర్ణయం ఏద్కెనా అందరం దానిని పాటిస్తాం అంతే. ఏవరు అనేది నేను కూడా చెప్పలేను.

**ప్రజాజ్యోతి ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రెడ్డి సామాజిక వర్గం మాత్రమే కీలకమైన పోస్టుల్లో ఉంటున్నారు. వారికి మాత్రమే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతుంది.**

**ఎం.ఎం.ఆర్. :** ఇది కరెక్టు కాదు. ఇంతకు ముందే చెప్పాను. పని చేసిన వారికి పార్టీలో అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌లో ఉన్న సామాజిక న్యాయం ఏ పార్టీలో లేదు, ఉండదు. ఎమ్మెల్యే టికెట్లలో ఉది కొంత మేరకు ఉన్నప్పటికి అ తర్వాత అన్ని వర్గాలకు సమన్యాయం చేసాం. అందుకు బిసి సామాజిక వర్గం అయిన మహేష్‌కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్సీ, మైనారిటీ నేత అయిన షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు, ఈరవత్రి అనిల్, కాసుల బాలరాజులకు రాష్ట్ర స్థాయి నామినేటేడ్ పోస్టులు ఇచ్చాం. ఇదే కాంగ్రెస్ పార్టీలో సమన్యాయం.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



**కోటగిరి, మే 9, ప్రజాజ్యోతి :**
కోటగిరి మండలకేంద్రంలోని తోటిదుల గల్లికి చెందిన సున్నం పురుషోత్తం తల్లి బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తెల్ల రవిఅన్న యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆమె అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేశారు. ఈ పరామర్శలో గ్రామ పెద్దలు భీమా సాయిరెడ్డి,కప్ప సంతోష్,దామరంచ హన్మండ్లు,వన్నె శివరాం, సున్నపు భరత్,యువసేన నిర్వాహకులు కప్ప సంతోష్, తెల్ల చిన్నఅరవింద్,కోయిగుర్ శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరికీ సమన్యాయం చేకూరుతుంది



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరికీ సమన్యాయం చేకూరుతుందని రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గల చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఈ సందర్బంగా వారు మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగుళ్ల గంగామణి రాజా వరప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు కంచపల్లి సాయిలు, కాంతారావు, కార్తీక్, సూరి గోపీ, బురిగేడీ బుజ్జీ, పి.రాజు, మహేష్, టీవీ లక్ష్మణ్,సయ్యద్ ముల్తాని, రజాక్, మైనారిటీ సోదరులు పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 09**



పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలంలోని చిక్లీ గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డి కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ శివారులోని కుంట కట్ట వద్ద ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోజన్న,అశోక్, కాశీరాం,ర్యాపని చిన్న గంగన్న,బుచ్చన్న,ప్రభాకర్, కాంగ్రెస్ యువ నాయకులు పెండ్యాల అరుణ్,కంఠం రమేష్,షేక్ షబ్బీర్, మహేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి అర్వింద్ గల్ఫ్ బోర్డు వ్యతిరేకి

### - గల్ఫ్ బాధిత కుటుంబలకు క్షమాపణ చెప్పాలి - టి.ఫి.సి.సి. రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా



**మోర్తాడ్ మే 09 ప్రజా జ్యోతి ప్రతినిధి**
గల్ఫ్ బోర్డు వ్యతిరేకి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అని, గల్ఫ్ బాధిత కుటుంబాల గురించి మాట్లాడే అర్హత బి.జె.పి. పార్టీకి, నిజామాబాద్ అభ్యర్థి అర్వింద్ కు లేదని టి.ఫి.సి.సి. రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పర్యటించిన అర్వింద్ గల్ఫ్ బోర్డు, జీవన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా చాంద్ పాషా మాట్లాడుతూ అనేక ఉద్యమాల మాదిరిగానే, గల్ఫ్ ఉద్యమం పుట్టింది కూడా నిజామాబాద్ జిల్లాలో. జగిత్యాలలో అని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నానాడు గల్ఫ్ కుటుంబాలపై ఎనలేని ప్రేమను ఓలకబోసిన బి.ఆర్.ఎస్, బి.జె.పి. లు పదేళ్లు అధికారం లో ఉండి గల్ఫ్ బాధిత కుటుంబలకు, గల్ఫ్ కార్మికులకు చేసిన సేవలు, కృషి శూన్యం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గల్ఫ్ కుటుంబలకు అండగా నిలిచింది ఆనాటి అధికార కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గల్ఫ్ లో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియ కింద రూ. లక్ష పరిహారం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. శంషాబాద్ ఏయిర్ పోర్ట్ నుండి గల్ఫ్ మృతులను వారి స్వగ్రామాలకు తరలించేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత అంబులెన్సు సేవలు ఏర్పాటు చేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. హెూమ్ క్యాబ్ సంస్థ ద్వారా ప్రత్యేక అధికారిని నియమించి, నైపుణ్య శిక్షణ అందించి గల్ఫ్ కుటుంబలకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం తరుపున గ్రామ గ్రామాన గల్ఫ్ సభలు నిర్వహించడం తో పాటు, నకిలీ ఎజెంట్లు, ట్రావెల్స్ పై ఉక్కుపాదం మోపిన విషయాన్నీ అర్వింద్ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో హైదరాబాద్ లో ఉన్న పాస్ పోర్ట్ కార్యాలయం ను కరీంనగర్, నిజామాబాద్ కేంద్రాలకు తెచ్చిన ఘనత అప్పటి ఎం.పీ. మధు యాస్కి గౌడ్ కి దక్కిందన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన పోరటం చేసి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిష్టమని పేర్కొన్న బీ.జే.పీ. అధికారం లోకి వచ్చిన పదేళ్లలో గల్ఫ్ కార్మికులకు, బాధిత కుటుంబలకు చేసింది ఏమిటో అర్వింద్ చెప్పాలని డాక్టర్ షేక్ చాంద్ పాషా డిమాండ్ చేశారు. గల్ఫ్ కార్మికులు, బాధిత కుటుంబాల గురించి గానీ, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి ని విమర్శించే అర్హత అర్వింద్ కు ఎక్కడిది అని ప్రశ్నించారు. ప్రభుత్వం భూమిలు అమ్మి గల్ఫ్ కార్మికులను, బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కే.సీ.ఆర్. పదేళ్లు అధికారంలోకి ప్రభుత్వ నాయకులు భూములు కబ్జాలు చేసుకున్నారే తప్ప, కార్మికుల సంక్షేమం కోసం సెంటు భూమి కూడా అమ్మిన దాఖలాలు లేవని, ఈ విషయంను కే.సీ.ఆర్. గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. బొంబాయి భీవండి బొగ్గుభాయి అంటూ ఊకదంపుడు ఉపన్యాసలతో ఊదారగొట్టిన ఉద్యమ నేత అధికారంలోకి రాగానే వాగ్దానలు గాలికి వదిలేసింది వాస్తవం కాదా అని చంద్ పాషా ప్రశ్నించారు. ఎన్.అర్.ఐ. సెల్ ఎందుకు ఏర్పాటు చేయలేదో, రూ.500 కోట్లు ఎందుకు కేటాయించలేదో గల్ఫ్ కుటుంబలకు బి.ఆర్.ఎస్. నాయకులు సమాధానం ఇస్తూ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో మృతుల కుటుంబాలను ఎనడైనా అర్వింద్ పరామర్శించ్చాడా? ఒక్క గల్ఫ్ కుటుంబాన్ని అయిన ఆదుకున్న చరిత్ర అర్వింద్ కు ఉందా? ఆత్మవిమర్శ చేసుకొని వాటిపై శ్వేతాపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ముస్లిం సమాజం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒక ముస్లిమ్ అయి ఉండి కూడా అనేక మంది హిందూ సోదరుల గల్ఫ్ మృతదేహాలను మోసిన చరిత్ర నాకుందని, అలాంటి మమ్మల్ని సిమి లాంటి ఉగ్ర సంస్థలతో మా జాతిని పోల్చిన అర్వింద్ పై భేశరతుగా సుమోటో కింద కేసు నమోదు చెయ్యాలని చాంద్ పాషా విజ్ఞప్తి చేశారు. హిందూ ముస్లిమ్ భాయ్ భాయ్ అనేలా, మత సమరష్యానికి ప్రతీకగా ఉన్న నిజాంబాద్ జిల్లా. జగిత్యాల ప్రాంతంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన అర్వింద్ పై కేసులు నమోదు చేయాలనీ చంద్ పాషా పోలీసులకు, ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల అంత్యక్రియ ఖర్చులకు కూడా కార్పొరేషన్ సహకరించకపోవడం సరైంది కాదు. సిఐటియు డిమాండ్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 09:**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో ప్రశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికుల కు చనిపోయినప్పుడు కనీసం అంత్యక్రియల ఖర్చులు కూడా చెల్లించకుండా పాలకవర్గం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ 2014లో అప్పటి మున్సిపల్ డైరెక్టర్ నుండి కార్మికులకు చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులకోసం పదివేల రూపాయలు చెల్లించాలని ఆదేశించినప్పటికీ వాటిని పాటించలేదు అదేవిధంగా 2016 జూలైలో మరొకసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులు 20000 చెల్లించాలని సర్క్యులర్ జారీ చేసి ఆదేశించినప్పటికీ జిల్లాలో వాటిని అమలు జరపటానికి మున్సిపల్ అధికారులు కానీ పాలకవర్గం కానీ చొరవ చూపకపోవడంతో అనేకమంది కార్మికులు అంత్యక్రియ ఖర్చులను కూడా నోచుకోలేకపోతున్నారు ఇది సరైనది కాదని ఆయన ఆరోపించారు. అంత్యక్రియ ఖర్చులు చెల్లించాలని గతంలో అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ అమలు జరుపుతామని హామీ ఇవ్వడం తప్ప ఇవ్వటం లేదు ఇటీవల ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో మున్సిపల్ కార్మికులు వాడు అధికారులు తల జమ చేసుకొని ఇవ్వడం తప్ప కార్పొరేషన్ నుండి ఇవ్వలేదని ఇది పూర్తిగా బాధ్యతారహితమని వెంటనే చనిపోయిన కార్మికులందరికీ నిబంధనల మేరకు అంత్యక్రియలు ఖర్చులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ కార్యదర్శి కే భూపతి పాల్గొని వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది.

# మతోన్మాద ఫాసిస్టు బిజెపి దాని మిత్ర పక్షాలను ఓడించండి

**- ప్రజాస్వామిక, లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం**

**- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ పిలుపు**




**సిరికొండ, మే 09 (ప్రజాజ్యోతి)**
మతోన్మాద ఫాసిస్టు బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడించాలని,ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ అన్నారు. గురువారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరెంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. 2014లో 65/- పెట్రోల్, 52/- డీజిల్, 410/- గా వున్న గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారం లోకొచ్చి, ధరలు తగ్గించకపోగా, పెట్రోలు 110/- డీజిల్ 100/-, గ్యాస్ 1100/- చేశాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశాడన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం మాట్లాడాగా, సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, జి సాయి రెడ్డి, మండల నాయకులు ఈ రమేష్, ఎం లింబాద్రి, బి కిషోర్, ఎం నారాయణ గౌడ్, ఎస్ కిషోర్, డి రాజు, ఈ మైపాల్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏం నరేందర్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఎండి అనిస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి**

**రుద్రూర్, మే 9 (ప్రజాజ్యోతి):**



బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం రుద్రూర్ మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కు మద్దతుగా ఆయన మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో నిర్వహించారు. గ్రామంలో గల చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. బీఆర్ ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్ ఎస్ పార్టీ ఇప్పటి వరకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు అరటి పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ , జడ్పీటీసి నారోజి గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరుగంటి బాలరాజు, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, తోట్ల గంగారాం, పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే సమక్షంలో పద్మశాలి సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక



**సిరికొండ, మే 9 (ప్రజా జ్యోతి)** మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు గురువారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రూరల్ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తాము ఆకర్షితులమయ్యామని తప్పకుండా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని గెలిపించుకుంటామని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రొండ్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాదాల మహిపాల్ పద్మశాలి సంఘం సభ్యులు సాంబారు హరిదాస్, బాలె దిలీప్, వర్ల గణేష్, సాంబారు రమేష్, సాంబారు మహేష్, వర్ల గంగామోహన్ జెల్ల భూమేష్, పాము దాసు, జెల్ల బుచ్చన్న, మామిళ్ల రాజేష్ బాబు, చిలుక ప్రవీణ్, పాము దామోదర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జోరుగా ఊపందుకుంటున్న ప్రచారాలు

**సిరికొండ, మే 09 (ప్రజా జ్యోతి)**



మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరపున బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉపాధిహామీ పని ప్రదేశంలో కూలీలకు బాజిరెడ్డి గోవర్ధన్ కి ఓటు వేసి గెలిపించాలని, ఆయన మన మండలం వాసి అని,గత 9 సంవత్సరాల పదవీ కాలం లో 350 కోట్ల నిధులు మన సిరికొండ మండలానికి అందజేసి అభివృద్ధి పనులు చేశారని,ఇప్పుడు ఎంపీ గా మనం గెలిపిస్తే కేంద్రం నిధులు కూడా అధిక మొత్తములో తీసుకువస్తారని,దీనితో మండలం,జిల్లా అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.అదేవిధంగా మండలంలోని పెద్ద వాల్గొట్, సిరికొండ, మైలారం, రావుట్ల తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ తోట రాజన్న,పాప గంగారెడ్డి,సురేందర్,మాలవత్ రాజేందర్,అయిత ప్రకాష్, నర్సారెడ్డి,భూషణ్ రెడ్డి,సంతోష్ రెడ్డి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జోరుగా బీజేపి ప్రచారం

**రుద్రూర్, మే 9(ప్రజా జ్యోతి):**



పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలోని ఆర్ ఎస్సీ కాలనీలో బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ పార్లమెంట్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ప్రశాంత్ గౌడ్, కుమ్మరి గణేష్, శంకర్ పటేల్, గాండ్ల సాయిలు, శంకర్, కటికే రామ్ రాజ్, పార్వతి మురళి, దీపక్, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**రుద్రూర్, మే 9 (ప్రజాజ్యోతి) :** రుద్రూర్ మండల బీజేపి పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ కేవీడి సాయిలు గురువారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన ఆయనకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, అడప సాయిలు, నిస్సార్, చిక్కడ్పల్లి రవి, సుదర్శన్ గౌడ్, సయ్యద్ ముల్తాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఆలయాలలో దొంగతనం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 09**



మాక్లూర్ మండల కేంద్రంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో మరియు డీకం పల్లి గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయాల తాళాలు పగులగొట్టి దొంగిలించారు.గ్రామస్తుల కథనం మేరకు మాక్లూర్ ఆలయాలలో 4 మసాలా పుస్తెలు,1 మాసం ముక్కు పుడక,మాసం వెండి కండ్లు,హుండీలో గల నగదు,చీరలు ఎత్తుకెళ్లారు.ఎల్లమ్మ ఆలయంలో అర్థ తులం వెండి,ముక్కు పుడక దొంగిలించారు.డికం పల్లి ఆలయంలో పుస్తేల తాడు,ముక్కు పుడక,బొట్టు బిళ్ళ దొంగిలించారని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు.ఇరు గ్రామస్తులు మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మండల సమాఖ్య సమావేశం



**మాక్లూర్,(ప్రజాజ్యోతి,మే 09** మాక్లూర్ మండల కేంద్రంలో సమైక్య ఈసి సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డిపిఎం సాయిలు ఏపీడి రవీందర్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశంలో సిబ్బందికి ప్రాజెక్ట్ కార్యక్రమాలపై సమీక్ష చేయడం జరిగింది. తక్కువ ప్రగతి ఉన్న వారికి పలు సూచనలు చేశారు. 100 % ప్రగతి సాధించాలని పేర్కొన్నారు. ఈసీ సభ్యులకు లోకోస్ గురించి వివరించారు. అదేవిధంగా గ్రామాలలో ఎంటర్ప్రైజెస్ లలో రెగ్యులర్ ఆక్టివిటీలే కాకుండా డిమాండ్ ఉన్న ఆక్టివిటీలను చేసుకోవాలన్నారు. వ్యాపార పరంగా మహిళలు ముందడుగు వేయాలని అన్నారు. స్కూల్ యూనిఫాం స్టిచింగ్ గురించి టైలరింగ్ చేసే వారితో మాట్లాడి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అనిల్ కుమార్, సీసీలు, ఎమ్మెన్ ఓబిలు మరియు వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం



**రెంజల్ ప్రజా జ్యోతి మే 09:** నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా, కల్లాపూర్ రెంజల్ గ్రామాలలో బిజెపి అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం చేపట్టారు. టిఆర్ఎస్ అధికారంలో వచ్చిన పది నెలలు ఎస్సీ వర్గీకరణకు ఎటువంటి కృషి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గాల కర్త వర్గీకరణకు ఎటువంటి కృషి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు మద్దతుగా నిలవకుండా ఒకే వర్గానికి మద్దతుల తెలుపుతూ ఉన్న పార్టీలను ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. భారత దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలో ఉంటే దేశ భవిష్యత్తుతో పాటు దళితుల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లసిం గారి భూమయ్య, గంగాధర్, పోశెట్టి, మోహన్, జీవన్, బాబు తదితరులు ఉన్నారు.

## దేశ ప్రజలను మోసం చేసిన బిజెపిని ఓడించండి




**రెంజల్ ప్రజా జ్యోతి మే 09:** గత 15గా దేశ ప్రజలను మోసం చేస్తున్న నరేంద్ర మోడీని మరియు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధరంపురి అరవింద్ ను ఓడించాలంటూ సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంద జిల్లా కమిటీ నాయకులు పార్వతి రాజేశ్వర్ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని బో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తాం ప్రకటించి, సపోర్ట్ ప్రైస్ జాబితాలో చేర్చాలని అడిగిన సెట్టింగ్ కమిటీ మాజీ ఎంపీ కవిత అడిగితే పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. అలాగే ఐదు సంవత్సరాలు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన అరవింద్ బాండ్ పేపర్ రాసి ఇప్పటివరకు పసుపు బోర్డును ఏర్పాటు చేయలేదని మాయమాటలు నమ్మి బీజేపీకి ఓట్లు వేయవద్దని వారు అన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ఒడ్డెన్న, నజీర్, నాయకులు పోశక్తి గంగాధర్ లక్ష్మణ్, సాయిలు, మహబూబ్, నారాయణ, మైసయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# జోరుగా బిజెపి కార్యకర్తల ప్రచారం



**సిరికొండ, మే 9 (ప్రజా జ్యోతి)** మండలంలోని న్యావనంది, రావుట్ల గ్రామాలలో గురువారం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు దినేష్ కులచారి అదేవిధంగా జిల్లా బిజెపి పార్టీ ఇన్చార్జ్ రాజస్థాన్ బిజెపి ఎంపీ అభ్యర్థి దామోదర్ అగర్వాల్ లు కలిసి ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుసని ఈరోజు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీలు తాము ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినామని ప్రగల్భాలు పలుకుతున్నారని కానీ కేంద్రంలో మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అమలవుతున్నాయని ఆయన అన్నారు. రానున్న రోజులలో మనము రామరాజ్యాన్ని స్థాపించుకోవాలని ఒకవేళ కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే దేశాన్ని అమ్మేస్తారని ప్రజలు గ్రహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, కనగందుల గోపి, నక్క రాజేశ్వర్, శ్రీనివాస్, లింబన్న, చిలుకు నరసయ్య ,రంజిత్ రెడ్డి, సూరునీడ గోపి, బాబురావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాలలో ఉపాధి హామీ కూలీల వద్ద విస్తృత ప్రచారం



**కోటగిరి, మే 9, ప్రజా జ్యోతి**

కోటగిరి ,పోతంగల్ మండలంలోని కోడిచెర్ల గ్రామంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి ఉపాధి హామీ కూలీలకు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగు గ్యారంటీలను పూర్తి చేసుకున్నదని మిగతా హామీలను ఎన్నికల కోడ్ ఉండడంతో చేయలేకపోయామని ఎన్నికలు అయిపోయిన తర్వాత అన్ని పూర్తి చేస్తామన్నారు రైతులకు ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు గ్రామంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. కోటగిరి గ్రామాలల్లో ఉపాధి హామీ కూలీలని కల్సి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ ని అత్యదిక మేజార్టీతో గెలిపించాలని కోరిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ పని వద్ద నీటి సౌకర్యం టెంటు ఆరోగ్య కిట్టు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ హయాంలోని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎన్నికల తర్వాత ఉపాధి హామీ కూలి 400 రూపాయలకు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కోటగిరి హరి జన వాడలోని మరియమ్మ గుడి దర్శించుకుని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల శంకర్, కోటగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, మాజీ ఎంపీపీ గంధ పవన్, మాజీ జెడ్పిటిసి శివరాజ్ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**బోధన్. మే 9 ( ప్రజాజ్యోతి)**

బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త అయిన ప్రముఖ రాజకీయ నేత బుద్దె రాజేశ్వర్ గత 15 రోజుల క్రితం హఠాన్మరణం చెందారు. దాంతో సమా%ప్త%చారం తెలిసిన బోధన్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం సాలూరలోని ఎంపీపీ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగ బుద్దె రాజేశ్వర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గడ్డం గంగులు, వినాయక్ రాజ్,లింబారి లక్ష్మణ్, ఉమాకాంత్, రమేష్, అఫ్రోజ్, గ్రామస్థులు బొర్ర గంగారాం, బుద్దె లక్ష్మణ్ ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**బోధన్. మే 9 (ప్రజాజ్యోతి)**

బోధన్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతుంది కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంటు సాయిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే ప్రభుత్వం ఉంటే సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రకరణ్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

